క్లుప్తంగా

నేడు సహస్ర తులసీదళార్చన

దాబాగార్డెన్స్ : కనకమహాలక్ష్మి దేవాలయంలో గురువారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సహస్ర తులసిపూజ నిర్వహించను న్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500 పూజా రుసుం చెల్లించి పాల్గొన వచ్చు. భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806091లో చెల్లించాలి. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసిన భక్తులు వివరాలు, పూజ జరిపించాల్సిన వారి పేరు, గోత్రనా మాలు, పూర్తి చిరునామా 8985515989 నంబ రుకు వాట్సప్ చేయాలి.

నేటి నుంచి భగవద్గీత ప్రవచనాలు



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

దాబాగార్డెన్స్ : వేదాంత ఇనిస్టిట్యూట్, చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు భగవద్గీతలోని 9వ అధ్యాయం రాజవిద్యా రాజగుహ యోగంపై ఇంగ్లీష్‌లో ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎగ్జి క్యూటివ్ ట్రస్టీ ఎస్వీ సత్యనారాయణ తెలి పారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియం వేదికగా ప్రతిరోజూ సాయంత్రం 6.30 నుంచి 7.45 గం టల వరకు ఈ ప్రవచనాలు ఉంటాయని పేర్కొన్నారు. సమావేశంలో కె. విశ్వేశ్వరరావు, కె. రాజ్‌గోపాల్ పాల్గొన్నారు.

వలంటీర్ సేవలకు వందనం



మానసిక వైద్యశాలలో కళ్యాణికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సుప్రజ

అల్లిపురం : విపత్కర పరిస్థితుల్లోను విలువైన సేవలందించే వలంటీర్లకు ఎవరైనా వందనం చేయాల్సిందే. మానసికంగా బాధపడుతున్న అల్లిపురానికి చెందిన మాచర్ల కళ్యాణి చినవాల్తే రులో గల మానసిక వైద్యశాలలో చికిత్స పొం దుతోంది. ఈ విషయం తెలుసుకున్న గౌరీవీధి సచివాలయం వలంటీర్ సుప్రజ ఒక పక్క ఎడ తెరిపి లేని వర్షాలు పడుతున్నా మానసిక వైద్య శాలకు వెళ్లి కళ్యాణికి సామాజిక పింఛన్ అంద జేశారు. వలంటీర్ సేవలకు కళ్యాణి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. వలంటీర్ వ్యవస్థ బాగా పని చేస్తుందని కొనియాడారు.

అయ్యప్ప స్వామికి ఉత్తరా నక్షత్ర పూజలు



అల్లిపురం : టూటౌన్ దరి శ్రీ శివరామకృష్ణ దేవ స్థానంలో వెలసిన శ్రీ ధర్మ శాస్త అయ్యప్పస్వామి ఆల యంలో బుధవారం, ఉత్త రానక్షత్రం సందర్భంగా అయ్యప్పకి విశేష అభిషే కాలు, పూజలు జరిగాయి. ఆలయ అర్చకుడు భార్గవశర్మ ఆధ్వర్యంలో అయ్యప్పకు పంచామృతాభిషేకాలు చేపట్టారు. అనంతరం స్వామి వారిని విశేషంగా అలంక రించి విశేష హారతులు ఇచ్చారు. ఈ సందర్భం గా అయ్యప్ప స్వాములు చేసిన శరణుఘోషతో ఆలయం మార్మోగింది.

డీసీఐ కార్యాలయంలో రక్తదాన శిబిరం

సీతమ్మధార: విశాఖపట్నం బ్లడ్ డోనర్స్ క్లబ్, హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్, రోటరీ బ్లడ్ బ్యాంకుల సౌజన్యంతో బుధవారం సీతమ్మధారలోని డ్రెడ్జింగ్ కార్పొరే షన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సంస్థ ఉద్యో గులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ అవసరమైన సందర్భంలో రక్తదానం చేసి, ప్రాణాలు కాపాడాలని పిలుపు నిచ్చారు.

సామాన్యులకు.. ఎక్స్‌లెంట్ వైద్యం



కేజీహెచ్‌కు సమకూరిన కొత్త అంబులెన్స్‌లు

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కేజీహెచ్ అనేక నూతన పరిక రాలను సమకూర్చుకుంది. కోట్లాది రూపాయలు కేటాయించడంతో ఇప్పుడు పెద్దాస్పత్రిలో రోగుల సౌకర్యార్థం అత్యంత ఖరీదైన ఆర్మమెషీన్, సీటీస్కాన్, ఎంఆర్ఐ స్కాన్‌తో పాటు మరెన్నో సౌకర్యాలు సమకూరాయి. అలాగే 9 కొత్త అంబులెన్స్‌లను కూడా కేజీహెచ్‌కు సమకూర్చి రోగులకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందిస్తున్నారు.

- రూ. కోట్లు ఖరీదు చేసే సామగ్రి ఏర్పాటు
- పేదల అందుబాటులోకి అత్యంత ఖరీదైన వైద్య సేవలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మహారాణిపేట : పేదల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తు న్నారు. అందులో భాగంగా కేజీహెచ్‌ను అభివృ ద్ధిపథాన నడిపిస్తున్నారు. రూ.5.16 కోట్ల సీఎస్ ఆర్ నిధులతో హెచ్‌పీసీఎల్ అనేక ఆధునిక వైద్య పరికరాలు, ఆక్సిజన్ యంత్రాలు, స్ట్రెచర్లను సమకూర్చింది. వీటిని కేజీహెచ్ సీఎస్ఆర్ బ్లాక్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. అదే విధంగా కేజీహెచ్‌లోని 10 విభాగాలకు పరిక రాల కొనుగోలు కోసం హెచ్‌పీసీఎల్ రూ. 2.66 కోట్లు కేటాయించింది. అంకాలజీ వార్డులో లామినార్ ఎయిర్‌ఫ్లో యంత్రాన్ని వినియోగంలో తెచ్చారు. ఈ పరికరం ద్వారా క్యాన్సర్ రోగులకు మరిన్ని సేవలు అందించడానికి వీలు కలుగు తుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేప ట్టిన తర్వాత కేజీహెచ్‌లో అంకాలజీ యూనిట్ మొదలైంది. దీని ద్వారా రోగులకు పలు సేవలు అందిస్తున్నారు. అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శిల్ప ఆధ్వర్యంలో యూనిట్ సేవలు అం దిస్తోంది.



కేజీహెచ్‌లో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్


కొత్త సి–ఆర్మ మెషీన్ ప్రారంభం..

కెజీహెచ్‌లో రూ. 14 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన కొత్త సి–ఆర్మ మెషీన్ ప్రారంభమైంది. దీనిని ఆర్థోపె డిక్ వార్డులో ఏర్పాటు చేశారు. శస్త్ర చికిత్సల్లో ఇది ఎంతో ఉప యోగపడుతుంది.

పాత్ర ఇండియా లిమిటెడ్ సీఎ స్ఆర్ నిధులతో కేజీహెచ్ గైనిక్ వార్డుకు రూ. 5 లక్షల వైద్య పరికరాలు ప్రకటించిం ది. బీపీ ఆపరేటర్, ఆపరేషన్ థియేటర్ లైట్, డబుల్ ఫుట్ స్టెప్స్, స్ట్రెచర్లు, వీల్ చైర్లు, పీటల్ డాప్లర్, లెనిన్ ట్రాలీ, సీటీజీ మిషన్లను పాత్ర ఇం డియా లిమిటెడ్‌కు చెందిన డాక్టర్ లక్ష్మి ముక్కవళి అందజే శారు. ప్రజలకు ఉపయుక్తంగా 9 అంబులెన్స్‌ల కొనుగోలుకు హెచ్‌పీసీఎల్ రూ.2.50 కోట్లు వెచ్చిస్తోంది.

అందుబాటులోకి సీటీ స్కాన్..

కేజీహెచ్‌లో సీటీ స్కాన్ పరికరాన్ని అందుబాటు లోకి తెచ్చారు. ఇటీవల ఈ పరికరాన్ని వైద్య ఆరో గ్యశాఖ మంత్రి విడదల రజని ప్రారంభించారు. రూ.3.82 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం సమ కూర్చింది. ప్రతి రోజు 50 నుంచి 60 మంది వరకు రోగులకు ఇక్కడ సిటీస్కాన్ చేస్తున్నారు.



ఇది కదా
అభివృద్ధి

వినియోగంలోకి ఎంఆర్ఐ స్కాన్..

కేజీహెచ్‌లో ఎంఆర్ఐ స్కాన్ మిషన్ వినియోగం లోకి తెచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ పరికరం కోసం రోగులు ఎదురు చూస్తున్నారు. రూ. 11.25 కోట్ల వ్యయంతో ప్రభుత్వమే దీనిని ఏర్పాటు చేసింది. రోజుకు 20 నుంచి 25 మంది రోగులకు ఇక్కడ స్కాన్ చేస్తున్నారు.

- రూ.5.16 కోట్లతో ఆధునిక వైద్య పరికరాలు, ఆక్సిజన్ యంత్రాలు, స్ట్రెచర్ల కొనుగోలు
- ఆర్థో సేవలకు రూ. 14 లక్షలతో కొత్త సి-ఆర్మ మెషీన్
- రూ.2.50 కోట్లతో 9 అంబులెన్స్‌ల కొనుగోలు
- రూ.3.82 కోట్లతో సీటీస్కాన్ ఏర్పాటు
- రూ. 11.25 కోట్లతో ఎంఆర్ఐ స్కాన్



ఎంఆర్ఐ స్కాన్

ఖరీదైన పరికరాలు సమకూర్చారు..



పేదల కోసం ప్రభుత్వం ఎన్నో వైద్య పరికరాలను అందిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆస్పత్రికి పలు ఖరీదైన పరికరాలు చేరుకు న్నాయి. వీటిని ఆయా విభాగాలకు అప్పగించాం. సిబ్బంది, వైద్యులు సమన్వయంతో పని చేస్తున్నారు.

డాక్టర్ అశోక్‌కుమార్, సూపరింటెండెంట్, కేజీహెచ్

చాలా అభివృద్ధి జరిగింది..



గతంలో కేజీహెచ్‌కు నేటి కేజీహెచ్‌కు చాలా తేడా ఉంది. గత ప్రభుత్వ హయాంలో రోగులు చాలా ఇబ్బంది పడేవారు. కాని నేడు ప్రభుత్వ ఆస్పత్రులను సీఎం జగన్‌మో హన్‌రెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. అన్ని ఆస్పత్రులకు కార్పొరేట్ లుక్ తెచ్చారు. రోగులకు అవస రమైన అనేక వైద్య పరికరాలు సమకూరాయి.

రెయ్యి దేవిడ్ రాజు, రెల్లివీధి

చక్కటి సేవలందించారు..



నేను అనేక వ్యాధులతో ఇబ్బంది పడుతున్నాను. సిటీ స్కాన్ కోసం వెళ్తే చాలా సులువుగా అయిం ది. గతంలో అయితే కేజీహెచ్‌లో స్కాన్ అందు బాటులో ఉండేది కాదు. ఇప్పుడు అందు బాటులోకి రావడం సంతోషంగా ఉంది. వృ ద్ధాప్య వ్యాధులకు వైద్య సేవలు అందుతున్నాయి. గతంలోలా కాకుండా ఇప్పుడు ఇక్కడ వైద్యులు అందుబాటులో ఉంటున్నారు.

కాకి కనకమహాలక్ష్మి, అల్లిపురం

సదుపాయాలు బాగున్నాయి..



నా వయస్సు 71 సంవత్సరాలు. నాకు ఎక్కువగా తలనొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలు ఉండేవి. ఏంఆర్ఐ స్కాన్ తీయాలని వైద్యులు సూచించారు. ఆ ప్రకారం స్కాన్ తీశారు. చికిత్స, మందులు ఉచితంగా ఇచ్చారు. ఇప్పుడు బాగానే ఉంది. కేజీహెచ్‌లో ఇప్పుడు అనేక సదుపాయాలు కల్పించారు.

– అల్లు గంగమ్మ, పెయిందొరపేట

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



పండావీధిలో అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

దాబాగార్డెన్స్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఐ నివాళులర్పించింది. ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్య దర్శి జేవీ సత్యనారాయణమూర్తి డాబాగార్డెన్స్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో అనేక సూత్రాలు ప్రతిపాదించారని, వాటిని అమలు చేయాల్సిన పాలకులు తూట్లు పొడుస్తూ పరిపా లన సాగిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, కార్య వర్గ సభ్యులు అత్తిలి విమల, జీఎస్‌జే అచ్యు తరావు, ఎస్‌కే రెహ్మాన్, సీఎస్ క్షేత్రపాల్, ఎం. మన్మథరావు, జె. రామకృష్ణ, ఎస్. అప్పన్న, కాసు లరెడ్డి, విజ్ఞానంద్, రాంప్రభు, ఎం. శ్రీనివాస రావు, బి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డు పండావీధిలో..

జగదాంబ : మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. బుధవారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా జీవీ ఎంసీ 35వ వార్డు పండావీధిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అంబేడ్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్న సంకల్పం నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నేరవేరుస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో వార్డు కార్పొరేటర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డులో..

అల్లిపురం : రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం 33వ వార్డు నాయకులు నిర్వహించారు. మెయిన్‌రోడ్డులోని జీవీఎంసీ మోడల్ స్కూల్ దరి గల అంబేడ్కర్ విగ్రహానికి 33,34,35,41 వార్డుల మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం, 33వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు రంధి గోపీకృష్ణ, భీశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.



33వ వార్డులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కర్రి నీలకంఠం, రంధి గోపి తదితరులు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

34వ వార్డులో..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరిం చుకుని 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి వార్డులోని అంబేడ్కర్ కాలనీలో గల అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. వార్డు సీనియర్ నాయకులు లండా రమణ, లింగం శ్రీనివాసరావు, భాస్కరరావు, బొడ్డు అప్పారావు, వలంటీర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాసుపల్లి ఔదార్యం



27వ వార్డులో బాధితుని కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

అల్లిపురం : జీవీఎంసీ 34వ వార్డు అచ్చియ్యమ్మపే ట, యాతపేటరోడ్‌లో నివసించే వలంటీర్ అనిల్ తండ్రి అట్టిలి శేషగిరిరావుకు పెరాలసిస్ వైద్యం, మందుల కొనుగోలుకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ.5 వేలు అందజేశారు. కల్లుపాకలులో నివసించే అండిబోయిన రమణమ్మ స్టమక్ క్యాన్స ర్‌తో బాధపడుతుందని తెలుసుకుని మందుల కొను గులకు రూ.5 వేలు, వెలంపేటలో నివసిస్తున్న దండి దేముడుబాబు పెరాలసిస్‌తో బాధపడుతుండటం తో మందుల కొనుగోలుకు రూ.5 వేలు, 39వ వార్డు చిలకపేటలో నివసించే నక్కల తాతారావు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్పొరేటర్లు తోట పద్మావతి, విల్లూరి భాస్కరరావు, మండల అధ్యక్షుడు, జేసీజే ఇన్‌చా ర్జిలు, స్టేట్ డైరెక్టర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27వ వార్డులో..

జీవీఎంసీ 27వ వార్డు పాలికలవారి వీధిలో నివసిం చే గంట్యాడ రామారావు అనారోగ్యానికి గురైన దృ ష్ట్యా అతను మందులు కొనుగోలు చేసుకునేందుకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ రూ. 5 వేలు అం దజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్ష బాధిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే వాసుపల్లి పర్యటన

రక్షణ చర్యలకు ఆదేశాలు జారీ



అధికారులతో కలిసి ముంపు సహాయక చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి

దాబాగార్డెన్స్/కంచరపాలెం : మిచాంగ్ తుపాను ప్రభావంతో నియోజకవర్గంలో పలు లోతట్టు ప్రాం తాలు నీట మునిగాయి. గెడ్డలు పొంగి ప్రవహిం చాయి. ఎవరికీ ఎటువంటి ఆపద రాకుండా చర్యలు చేపట్టేందుకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కు మార్ మంగళ, బుధవారాల్లో తన బాధ్యత నిర్వర్తిం చారు. మంగళవారం నిర్వహించిన పర్యటనలో ఎర్రిగెడ్డకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో పర్యటిం చారు. దొండపర్తి, నెహ్రూబజార్, మండావారి వీధి, దోభీ కాలనీ తదితర ప్రాంతాల్లో జీవీఎంసీ అధికారులతో పర్యటించి పలు ఆదేశాలిచ్చారు. దీనిలో భాగంగా నెహ్రూబజార్‌లో శిథిలావస్థలో ఉన్న కారణంగా ఓ దుకాణం బయట టార్పియన్స్ వేసి చిరు వ్యాపారం చేసుకుంటున్న వారు తమకు రేకుల షెడ్లు నిర్మించాలని కోరిన వెంటనే జీవీఎంసీ ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే నెహ్రూ బజార్‌కు ఆనుకుని ఉన్న పెద్ద చెట్ల వల్ల అక్కడి గోడ పూర్తిగా శిథిలావస్థకు చేరినట్లు గుర్తిం చిన ఎమ్మెల్యే ఏడీహెచ్ దామోదరరావు, జీవీఎంసీ కమిషనర్‌తో మాట్లాడారు. తమకు ప్రత్యేకంగా షెల్టర్లు నిర్మించాలని నెహ్రూబజార్‌లో చేపలు శుభ్రం చేసే వారు కోరిన మేరకు జీవీఎంసీ ఇంజి నీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. నెహ్రూబజార్‌లో రాకపోకలకు వీలుగా దారి ఏర్పాటుకు జోన్–3 జోనల్ కమిషనర్ విజయలక్ష్మితో చర్చించి మార్కిం గ్ చేయాలని ఆదేశించారు. ఎస్సీ కాలనీలో నివశిం చే 31 మంది వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద డబ్బులు కట్టి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే వెంటనే కలెక్టర్‌తో మాట్లాడారు. నెహ్రూ బజార్ వెనుక ధోబీ కాలనీలో పర్మినెంట్ కమ్యూ నిటీ హాల్ నిర్మించి, కిందన దోబీఘాట్ నిర్మిం చాలని జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.



జ్ఞానాపురం ఎర్రిగెడ్డ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి, మేయర్ హరి వెంకటకుమారి

ఎర్రిగెడ్డ ప్రాంతం పరిశీలన..

మిచాంగ్ తుపాను తాకిడి దృష్ట్యా మేయర్ గొలగాని హరి వెంకటకుమారితో కలిసి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ బుధవారం 41వ వార్డు పరిధి జ్ఞానాపురం ఎర్రిగెడ్డ ప్రాంతాన్ని పరిశీలిం చారు. దాదాపు 14 వార్డుల నుంచి వర్షపు నీరు, చెత్తా చెదారాలు ఈ ఎర్రిగెడ్డ ద్వారానే వచ్చి సము ద్రంలో కలుస్తాయి. అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడంతో ఎక్కడా వర్షపు నీరు నిలవ కుండా సజావుగా సాగి సముద్రంలో కలిసింది.

సమస్యలు పరిష్కరించాలని అభ్యర్థన

దాబాగార్డెన్స్ : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపా ర్టుమెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. రాజేశ్వరి బుధవారం పాతనగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా 30, 36, 37 వార్డు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమ స్యలపై ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాం తంలో అనేక మంది మద్యానికి బానిసై కుటుం బాలు చిన్నాభిన్నమవుతున్నాయని, రౌడీ షీటర్లు, అసాంఘిక శక్తులు ఉన్నందున మహిళలు, విద్యార్థి నులు, పిల్లలు, వృద్ధులు అనేక ఇబ్బందులకు గురవు తున్నారని తెలిపారు. గతంలో ఆర్టీసీ సర్వీసులు నడి చేవని, ప్రస్తుతం రద్దు చేయడంతో ఈ ప్రాంత ప్రజలు రవాణా పరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమెకు లిఖితపూర్వకంగా తెలి పారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరిని కలిసిన వారిలో అంబేడ్కర్ రెల్లికుల సంక్షేమ సేవా సంఘం, దిగువ రెల్లివీధి రెల్లికుల పంచాయతీ సంక్షేమ సంఘం, మీద రెల్లివీధి రెల్లికుల సంక్షేమ సంఘం, ఆది ఆం ధ్రా యువజన సంక్షేమ సంఘం, అభ్యుదయ ఓడ బలిజ సంక్షేమ సంఘం, 37వ వార్డు రెల్లికుల సం క్షేమ సంఘం ప్రతినిధులు ఉన్నారు.



రెల్లివీధి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్టుమెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరి

తడిసి ముద్దయిన పాతనగరం

జగదాంబ : మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాతనగరం తడిసి ముద్దయింది. జీవీ ఎంసీ 35,39 వార్డుల్లోని కోటవీధి, ఫెర్రీరోడ్డు, రామ కృష్ణా వీధి, చిలకవీధి, జనతాబజార్, స్టేడియం రోడ్డు, ప్రసాద్‌గార్డెన్స్, బౌడారా రోడ్డు, దుర్గాలమ్మ గుడి జంక్షన్, రామకృష్ణా జంక్షన్ వద్ద నీరు రహదా రిపై ప్రవహించింది. ప్రసాద్‌గార్డెన్స్, రామకృష్ణా వీధి, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో మురుగు నీరు ఇళ్లలోకి ప్రవేశించడంతో స్థానికులు ఇబ్బందిపడ్డారు. పలుచోట్ల వర్షం నీటిలోనే వాహనాలు ఉం డిపోయాయి.



చెరువును తలపిస్తున్న రైతుబజార్ ప్రాంతం

13 నుంచి మార్గశిర మాసోత్సవాలు

దాబాగార్డెన్స్ : కురుపాం మార్కెట్ సమీపాన గల కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఈ నెల 13 నుంచి వచ్చే నెల 11 వరకు మార్గశిర మాసోత్సవాలు ఘనంగా నిర్వ హించనున్నారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల పోస్టర్‌ను దేవాలయ సంఘం అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్, కార్యదర్శి గ్రంధి రామ కృష్ణారావు, పట్నాల వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మార్గశిర మాసంలో వచ్చే నాలుగు గురువారాల్లో అమ్మవారిని ప్రత్యేకం గా అలంకరించనున్నట్టు చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా 14న సువర్ణ వస్త్రాలం కరణ, 21న రజత వస్త్రాలంకరణ, 28న ముత్యాల వస్త్రాలంకరణ, వచ్చే నెల 4న అమ్మవారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించనున్నట్టు పేర్కొన్నారు.

ఎరుకుమాంబ అమ్మవారికి జలాభిషేకం

సీతమ్మధార : దొండపర్తిలో వెలసిన ఎరుకు మాంబ అమ్మవారికి బుధవారం భక్తులు స్వహస్తాలతో జలాభిషేకం చేశారు. ఈవో జీవీ రమాభాయి ఆధ్వర్యంలో అర్చకులు శ్రీని వాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారికి పసుపునీటితో జలా భిషేకం చేసి ప్రత్యేక పూలతో అలంకరిం చారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సత్యనారాయణరాజు పాల్గొన్నారు.



ఎరుకుమాంబ అమ్మవారికి జలాభిషేకం చేస్తున్న భక్తులు

సుబ్రహ్మణ్యేశ్వరుడికి పడిపూజ

సీతంపేట: శ్రీబాలమురుగన్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పార్వ తీశ్వరాలయంలో కొలువైన సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పడిపూజ నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, విశేష పూజ, భజనలు చేసి ధూప, దీప నైవేద్యాలు సమరి ్పంచారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు భాస్కరశర్మ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి నుంచి మార్గశిర శుద్ధ షష్ఠి వరకు 21 రోజులు స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తామన్నారు.